రైతు వేదికలో 'కంటి వెలుగు'

- మండల వ్యవసాయ కార్యాలయం నిర్వహణకు ఆటంకం
- ఇబ్బంది పడుతున్న అధికారులు, రైతులు
- పాత భవనంలోనే ఏఓ కార్యాలయాన్ని కొనసాగించాలని రైతుల విన్నపం



రైతు వేదికలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

త్రిపురారం : ఈ నెల 18వ తేదీనుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని త్రిపురారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రారంభించారు. అయితే ఆ రైతు వేదికలో మండల వ్యవసాయ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. దీంతో వ్యవసాయ అధికారులు ఇబ్బందిపడుతున్నారు. అంతేగాక రైతులు ఎవరైనా కార్యాలయానికి వస్తే అధికారులు ఎక్కడో ఉంటున్నారో అర్థం కావడం లేదని పేర్కొంటున్నారు. దీంతో రైతులు నిరాశగా వెనుదిగిరి వెళ్తున్నారు. ఈ రైతు వేదికను ఇతర కార్యక్రమాలకు వినియోగించినప్పుడల్లా ఇదే తీరు నడుస్తుంది. అధికారులను అడిగితే మధ్యాహ్నం వరకూ క్షేత్ర స్థాయి సందర్శనకు వెళ్తున్నామని, ఆ తరువాత ఆ రైతు వేదికలోనే అందుబాటులో ఉంటున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గతంలోనే నిర్వహించిన కార్యాలయంలోనే మండల వ్యవసాయ కార్యాలయం నిర్వహించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

రాజకీయ కారణాలతో పాత భవనం మూసివేత

ఒక పక్క ప్రభుత్వ స్థలం, కార్యాలయాలు లేక కొన్ని మండలాల్లో ఇబ్బందులు ఎదురవుతూంటే అన్ని వసతలు ఉన్న కార్యాలయాన్ని అధికారులు మూసి వేసి చోద్యం చూస్తున్నారు. మండల కేంద్రంలోని ఎన్నెస్పీ కార్యాలయంలో 40ఏళ్ల నుంచి ఉన్న వ్యవసాయ కార్యాలయం రాజకీయ కారణాలతో మూత పడింది. దీంతో పాటు మండల వ్యవసాయ అధికారి, త్రిపురారం క్లస్టర్ ఏఓను అప్పట్లో ఆకస్మికంగా రాజకీయ ఒత్తిడులతో బదిలీ చేశారు. అనంతరం మండల ఏఓగా ప్రస్తుతం సరిత విధులు నిర్వహిస్తున్నారు. మండలంలో త్రిపురారం, పెద్దదేవుల పల్లి, దుగ్గెపల్లి, నీలాయిగూడెం వ్యవసాయ క్లస్టర్లు ఉన్నాయి. అయితే గతంలో ఉన్న వ్యవసాయ కార్యాలయం ఎందుకు మూతబడిందో రైతులకు అర్థం కాని పరిస్థితి. దీంతో వ్యవసాయ అధికారులు మండల కేంద్రంలో ఉన్న రైతువేదికలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఈ సీజన్‌లో వరి పంటలకు చీడపీడలు ఉధృతి అధికంగా ఉండటంతో కార్యాలయం లేక వ్యవసాయ అధికారులు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. పురుగు మందుల దకాణదారుల ఇచ్చిన మందులపై ఆధారపడి ఆర్థికంగా నష్టపోయే పరిస్థితిని రైతులు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైన జిల్లా యంత్రాంగం ఈ సమస్యను పరిష్కరించాలని వేడుకొంటున్నారు.

పాత కార్యాలయం తెరవాలి



వ్యవసాయ అధికారులు పాత వ్యవసాయ కార్యాలయంలోనే విధులు నిర్వహించాలి. మండల కేంద్రంలో ఎప్పటి నుంచో ఉన్న వ్యవసాయ కార్యాలయం మూసి వేయడంతో కార్యాలయ పనుల నిమిత్తం మండలానికి వచ్చిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇతర మండలాల్లో ప్రభుత్వ కార్యాలయాలు లేక ఇబ్బందులు పడుతుంటే ఉన్న కార్యాలయాలను చిన్న చిన్న సాకులు చూపుతూ మూసివేయడం సరైంది కాదు.

– కిలారి సైదులు, బెజ్జికల్

ఇబ్బంది పడుతున్న రైతులు



మండల కేంద్రంలో వ్యవసాయ కార్యాలయం లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఉన్న కార్యాలయాన్ని మూసివేసి రైతువేదికలో విధులు నిర్వహించడంతో ఇతర కార్యక్రమాల సమయంలో వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉండటంలేదు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ సమయ పాలన పాటించి పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు అందించాలి. వెంటనే పాత కార్యాలయాన్ని అందుబాటులోకి తేవాలి.

– దైద శ్రీను, త్రిపురారం.

వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం

మండలంలో ఎక్కువగా ఫీల్డ్ వర్క్ చేస్తున్నాం. వ్యవసాయ కార్యాలయానికి సంబంధించిన ఫైల్స్, సామగ్రి పాత కార్యాలయంలోనే ఉంది. వెలుతురు లేకపోవడం, వర్షాలు వచ్చినప్పుడు బిల్డింగ్ కురుస్తుండడంతో ఇబ్బందిగా ఉంది. అయా క్లస్టర్లలో ఏఈఓలు రైతు వేదికలో విధులకు హాజరవుతున్నారు. మండలంలో ఫీల్డ్ వర్క్ అయిపోయిన తరువాత త్రిపురారం రైతువేదికలో అందుబాటులో ఉంటున్నాం.

– సరిత, ఏఓ, త్రిపురారం

క్లుప్తంగా

కేఎన్‌ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా భిక్షమయ్యగౌడ్



నియామక ఉత్తర్వుల కాపీని స్వీకరిస్తున్న భిక్షమయ్యగౌడ్

మిర్యాలగూడ అర్బన్ : కేఎన్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా అసిస్టెంట్ ప్రొఫెసర్ భిక్షమయ్యగౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ కాలేజియేట్, ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్‌మిట్టల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థుల సహకారంతో కళాశాలను అభివృద్ధి చేస్తానన్నారు. కళాశాల అధ్యాపకులు ప్రిన్సిపాల్‌కు అభినందనలు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు జంగాల కాలనీలో నాలుగేళ్లుగా కొనసాగుతున్న దారి పంచాయతీకి పరిష్కార మార్గం చూపేందుకు హాలియా మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి శనివారం కాలనీవాసులకు రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆ డబ్బులను దారి కొనుగోలుకు వినియోగించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్ద కడమంచి హనుమంతు, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కడమంచి శ్రీనివాస్, వసంత కుమార్, కొండపల్లి సైదులు, డొక్కా నరసింహ, వానరాశి నరసింహ, కొండపల్లి ఎల్లయ్య, ఆలేటి పరమేష్, వానరాశి క్రాంతి, కోటేష్, యాదయ్య, వెంకటయ్య, శ్రీనివాస్ ఉన్నారు.

అక్రమాలకు పాల్పడ్డ మిల్లర్లపై చర్యలు తప్పవు

డిండి : వరిధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి నిర్ణీత పరిమాణం కన్నా అధిక ధాన్యం దిగుమతి చేసుకుని అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని తవక్లాపూర్, చెర్కుపల్లి, కందుకూర్ ప్రాంతాల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా మిల్లర్లకు అధికంగా ధాన్యం పంపారన్న సమాచారం ఉందని తెలిపారు. సంబంధిత ధాన్యం సేకరణ కేంద్రాలకు ఈ విషయంపై నివేదిక పంపాలని నోటీసులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర అధికార ప్రతినిధిగా సునీత



మిర్యాలగూడ అర్బన్ : జాతీయ చేనేత ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకురాలు పోశం సునీతశ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం, వారి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

చెత్తా, చెదారం తొలగించాలని



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని విద్యానగర్ బాలికల హాస్టల్ పక్కన పేరుకుపోయిన చెత్తా, చెదారాన్ని తొలగించాలని కోరుతూ శనివారం మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్‌కు బీసీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. హాస్టల్ పక్కనే చెత్తా చెదారం పెరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతుందని, దీంతో విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని ఆ పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చెగొండి మురళీయాదవ్, బంటు కవిత, కిషన్‌నాయక్, సుమన్, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

తహసీల్దార్‌కు వినతి

దేవరకొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని ఏఐఎస్‌ఎఫ్ దేవరకొండ డివిజన్ నాయకులు బొడ్డుపల్లి అర్జున్ కోరారు. శనివారం ఈ మేరకు దేవరకొండ తహసీల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో అవసరమైన నిధులు కేటాయించకపోవడం వల్ల విద్యారంగం నిర్లక్ష్యానికి గురవుతుందని ఆయన ఆరోపించారు. అధిక నిధులు కేటాయించాలని ఆయన వినతిపత్రంలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సైదులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



పెద్దఅడిశర్లపల్లి : వాలీబాల్ ఆడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం మండలంలోని బాలాజీనగర్ గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామానికి క్రీడా మైదానం ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం చేయడమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం బాలాజీనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారం శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి, సర్పంచులు అరుణాప్రభాకర్‌రెడ్డి, పార్వతీవెంకన్న, దేవాలయ చైర్మన్లు పోషంరెడ్డి హనుమారెడ్డి, బన్సీలాల్, ఎంపీటీసీ నక్క రాములు, సిరసువాడ శ్రీను, పరమేష్, నర్సింహ, కర్నాటి రవి, సంగూనాయక్, రంగారెడ్డి పాల్గొన్నారు.

దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

డిండి : దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివావరం మండలంలోని చెర్కుపల్లిలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీతా జనార్దన్‌రావు, జెడ్పీటీసీ దేవేందర్‌రావు, బీఆర్ఎస్ పార్టీ మండలఋూధ్యక్షుడు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ ఆర్‌వీఆర్, సర్పంచ్ ఏవీరెడ్డి సుధామణి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చెర్మన్ నాగార్జున్‌రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి సమష్టిగా కృషిచేయాలి



సతీశ్‌కు నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండ పట్టణంలోని 1వ వార్డు కాంగ్రెస్ కమిటీ ఎన్నికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 7నుంచి దేవరకొండ నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో చేపట్టనున్న 'హాథ్ సే హాథ్ జోడో ' యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు తాను అండగా ఉంటానని హామీనిచ్చారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు ఎండీ.యూనూస్ ఆధ్వర్యంలో వార్డు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పులిజాల సతీష్, ఉపాధ్యక్షు లుగా ఇక్రమొద్దీన్, నర్సింహ, ప్రధాన కార్యదర్శిగా ఎండి.ఖదీర్, గౌరవ అధ్యక్షులుగా ఇడెం చంద్రమౌళీ, పులిజాల కేశవులు, కుకుడాల మార్కండేయ, వనం శ్రీనివాసులుతో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఎంఏ సిరాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

గ్రామ కమిటీ ఎన్నిక

హాలియా : మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామానా పటిష్టత పర్చేందుకు కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. మాజీ సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మధారిగూడెం గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మధారిగూడెం గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా షేక్ సర్వర్, షేక్ ఇబ్రహీం, ఉపాధ్యక్షులుగా పోషం అంజి, రావుల శంకర్, గడ్డం శ్రీను, రువ్వ వెంకటయ్య, కోశాధికారిగా షేక్ జాబర్, ప్రచార కార్యదర్శిగా సీతారాములు, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ జాని, సహాయ కార్యదర్శిగా రావుల సైదయ్య, కార్యదర్శులుగా మామిడి సైదయ్య, రువ్వ వెంకన్న, షేక్ రజ్జు, సీతా ముత్తయ్యలును ఎన్నుకున్నారు. అలాగే ఇతర అనుబంధ సంఘాల కమిటీలను కూడా ఎన్నుకున్నారు.

మాడ్గులపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి



బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న స్థానిక నాయకులు

మిర్యాలగూడ : మాడ్గులపల్లి మండల అభివృద్ధికి మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కృషిచేస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండీ.మోసిన్‌అలీలు అన్నారు. శనివారం ఆర్అండ్‌బీ శాఖ ద్వారా మంజూరైన రూ.3.50కోట్లతో మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామం నుంచి పాములపహాడ్, గంద్రవానిగూడెం, తోపుచర్ల, బొమ్మకల్, బీమనపల్లి, కల్వలపాలెం గ్రామాల వరకు 19కిలోమీటర్ల మేరా బీటీ రోడ్డు నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. టెండర్ ప్రక్రియలో జాప్యం కావడం వల్ల ఇన్ని రోజులు పనులను ప్రారంభించలదేని ప్రస్తుతం టెండర్ ప్రక్రియ పూర్తయినందున త్వరితగతిన పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. కొందరు నాయకులు బీఆర్ఎస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అవి మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అలుగుబెల్లి గోవింద్ రెడ్డి, యాతం లక్ష్మీనరేందర్‌రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డమీది సైదులు, మేకల లింగమ్మ, నాగయ్య, వెంకట్‌రెడ్డి, నాయకులు జలంధర్, కర్ర శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, చింతకుంట్ల వెంకట్‌రెడ్డి, సోమయ్య, రామస్వామి పాల్గొన్నారు.

అధికారుల తీరుపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తా : ఎంపీపీ



మాట్లాడుతున్న ఎంపీపీ పోకల శ్రీవిద్య

మిర్యాలగూడ : ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తనను నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని మాడ్గులపల్లి ఎంపీపీ పోకల శ్రీవిద్య అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ప్రకారం ఎంపీపీని ఆహ్వానించాల్సిన అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు తనను పట్టించుకోకుండా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. శనివారం కుక్కడం నుంచి పాములపాడు వరకు రూ.3.50కోట్ల వ్యయంతో ప్రారంభించిన రోడ్డు పనులకు సరైన సమాచారం ఇవ్వకుండా పనులను ప్రారంభించారన్నారు. తాను వచ్చే సమయానికే పనులను ప్రారంభించి వెళ్లిపోయారని, గతంలో కూడా ఇలా వ్యవహరించారని, అధికారుల తీరుపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తానన్నారు.

తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

హాలియా : అంగన్‌వాడీ టీచర్ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన ఒక మహిళకు తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేసిన అనుముల మండల తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ఆంజాద్‌ఖాన్ శనివారం కలెక్టర్‌కు తన కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఇబ్రహీంపేటలో అంగన్‌వాడీ పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న ఒక మహిళకు బీసీ బీ కుల ధ్రువీకరణ పత్రానికి బదులుగా బీసీ ఈ కుల ధ్రువీకరణ పత్రం జారీచేసినట్లు పేర్కొన్నారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాన్ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ విషయంపై అనుముల మండల తహసీల్దార్ మంగను వివరణ కోరగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న పత్రాల ఆధారంగా కుల ధ్రువీకరణ పత్రం జారీ చేశామని నకిలీ పత్రాలు ఇవ్వలేదని తెలిపారు.

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి పరంగి రాము

మిర్యాలగూడ అర్బన్ : ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు, స్థలాలు ఇవ్వాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. పేదలకు పంచడానికి భూమి ఉండదు కాని భూ కబ్జాదారులు ఆక్రమించుకుని అమ్ముకోవడానికి భూములుంటాయా? అని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయంచి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు ఇవ్వాలని లేకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నబోయిన నర్సమ్మ, ఎండి.జలీల్, అజీజ్, నజీర్ పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్‌మీట్



క్రీడలను ప్రారంభిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్

మిర్యాలగూడ అర్బన్ : శ్రీ చైతన్య స్కూల్ నల్లగొండ జోన్ బ్రాంచ్ విద్యార్థులకు శనివారం మిర్యాలగూడ పట్టణంలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, ఎంఈఓ బాలాజీ నాయక్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య స్కూల్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరక్టర్ శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆర్‌సీ సుజిత, ఆయా బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్స్ జోసెఫ్, శ్రీనివాసచారి, సతీష్, సూర్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



గుర్రంపోడులో పనులను పరిశీలిస్తున్న ఎంఈఓ

గుర్రంపోడు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మన ఊరు–మన బడి' పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. శనివారం మండలంలోని గుర్రంపోడు, కాల్వపల్లి, మొండికానిగూడెం, మోడల్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. 'మన ఊరు– మన బడి' పనులపై నిర్లక్ష్యం వీడి ఈ నెల 30లోపు పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట డీఈ, ఏఈ, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు తదితరులు ఉన్నారు.

అమ్మవారికి త్రిశూలం బహూకరణ



ఆలయ ప్రధాన పూజారికి త్రిశూలం, సామగ్రిని అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని మహిషాసురమర్ధిని కనకదుర్గమ్మ, ముత్యాలమ్మ, అంకాలమ్మ పునఃప్రతిష్ఠ హహోత్సవంలో భాగంగా 2005–2006 సంవత్సరం పదోతరగతి పూర్వ విద్యార్థులు సుమారు రూ.లక్షా 26వేల విలువ గల శ్రీ చక్రం, త్రిశూలంతో పాటు తదితర పూజా సామగ్రిని ఆలయ ప్రధాన పూజారి వెలుటూరి రాంమోహన్, కోటేశ్వర్‌రావు శర్మలకు పూర్వ అందజేశారు. అదే విధంగా అమ్మవారికి మంగళ వాయిద్యా, గోపూజ, గణపతి, రక్షణ బంధనం, దీక్షాదారణం, యాగశాల ప్రవేశంతో మంత్ర పుష్ప కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బుడ్డోనితండాలో మాఘ మాసం పురస్కరించుకోని శుక్రవారం రాత్రి శ్రీ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమ గుండం నిర్వహించడంతో పాటు తొమ్మిది రోజుల ఉపవాస దీక్షలతో పూజలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వాలియా బావోజీ, ముడావత్ వెంకటేశ్‌నాయక్, పాండునాయక్, సర్పంచ్ గడ్డం శ్రీరాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి శిక్షణ తరగతుల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

హాలియా : ఈనెల 30, 31, ఫిబ్రవరి 1వ తేదీల్లో దామరచర్లలో నిర్వహించే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆ సంఘం డివిజన్ కార్యదర్శి కోరె రమేశ్ పిలుపునిచ్చారు. శనివారం శిక్షణ తరగతుల కర పత్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దామరచర్లలో మూడు రోజుల పాటు నిర్వహించే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులకు జిల్లా వ్యాప్తంగా 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు సంఘం నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల కమిటీ సభ్యులు ఖమ్మంపాటి సాయి, ఆలేటి చందు, శివ, అశోక్, కార్తీక్, శశి, అజయ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : ఈనెల 30, 31, ఫిబ్రవరి 1 తేదీల్లో దామరచర్లలో నిర్వహించే ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీను నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి కుర్ర సైదానాయక్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతుల కరపత్రాన్ని వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీరన్న, నరేష్, తరుణ్, ఉపేందర్, మేఘన, కల్యాణి, కవిత, మౌనిక, శ్రీకాంత్, వంశీ, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : ఈనెల 30వ తేదీ నుంచి దామరచర్లలో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణాతరగతులను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేశ్ కోరారు. శనివారం పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రంలో శిక్షణాతరగతులకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏపల్లి మండల అధ్యక్షకార్యదర్శులు రాము, రవి, అజయ్, మహేష్, అనిల్, వేషు పాల్గొన్నారు.

దేవరకొండ : ఈనెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 1వ తేదీ వరకు దామరచర్లలో నిర్వహించనున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగె వెంకటేశ్ పిలుపునిచ్చారు. శనివారం దేవరకొండలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాహుల్, శ్రావణ్, ఓంకార్, తదితరులు ఉన్నారు.

సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డు, ఖమ్మం రోడ్డులో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ ససందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఏ వార్డుల్లో కూడా చికటి అనేది లేకుండా ఉండేందుకు వెలుగులు వచ్చే విధంగా ప్రత్యేకంగా దృష్టిని సారించామన్నారు. మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి అనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావుతో పాటు పాలక సభ్యులు సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ సాయిలక్ష్మి, కౌన్సిలర్లు నర్సిరెడ్డి, ఉదయ్‌భాస్కర్, లింగారెడ్డి, గోవింద్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్

గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



పూజలు చేస్తున్న బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మండలంలోని గూడూరు గ్రామంలో శనివారం గంగమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్, సామాజికవేత్త బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన అంగరంగ వైభవంగా సాగింది. గ్రామంలోని ప్రతి ఒక్కరూ నూతన వస్త్రాలను ధరించి అమ్మవారికి విగ్రహ ప్రతిష్ఠాపన వద్దకు రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులున్నారు.

ఆలయాల్లో రథసప్తమి వేడుకలు



హాలియాలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

హాలియా : పట్టణంలోని స్వయంభూ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు గోవర్ధనా రాఘవాచార్యులు ఆధ్వర్యంలో సూర్య భగవానుడికి అభిషేకాలు, సామూహిక ఆధిత్య హృదయ స్తోత్రం పారాయణం, అర్చన, పొంగలి నివేదన తదితర పూజలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయం, చైతన్యనగర్‌లోని యోగశాలలో శనివారం సప్తపథ పర్వదినాన్ని పతాంజలి యోగా ఆధ్యాత్మిక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సూర్య భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు లక్ష్మయ్య, రామచంద్రయ్య, నాగేందర్, వీరారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్, వెంకటయ్య, శంకర్, అరుణ, వాసవి, రవళి, కల్పన, శ్వేతా పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం

అడవిదేవులపల్లి : మండల పరిధిలోని కృష్ణానది తీరంలోని బౌద్ధమ దేవాలయాల్లో రథ సప్తమి కార్యక్రమంలో భాగంగా శనివారం సూర్యభగవానుడి కల్యాణం మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులకు గ్రామానికి చెందిన పద్మశెట్టి కోటేశ్వర్‌రావు దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ చిన్న రామయ్య, నాగార్జున, మల్లేశ్వరీ, గోపినాథ్ పాల్గొన్నారు.